# RAF SECTOR

## NEWS CLIP

## 25/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Dainik Jagran (Prayagraj,UP.)**




जल संरक्षण के लिए जागरूकता रैली निकालते आरएएफ के जवान।

### ग्रामीणों को जल संरक्षण के महत्व को बताया

फाफामऊ, प्रयागराज : सोरांव तहसील के मलाकहरहर गांव में विश्व संरक्षण दिवस पर शनिवार को संगोष्ठी हुई। इसमें लोगों को जल संरक्षण के महत्व को बताया गया। 101 आरएएफ के कमांडेंट आरके निगम ने कहा कि जल ही जीवन है। बिना इसके जीवन संभव नहीं है। प्रत्येक नागरिक का कर्तव्य है, वह जल का संरक्षण करे, ताकि भूगर्भ में जल बचा रहे। सुनीता निगम ने कहा कि जल बिना जीवन पृथ्वी पर नहीं रह सकता। 101 आरएएफ के सहायक कमांडेंट सुधेंद्र सिंह ने कहा कि जिस तरह से लोग जल का दोहन कर रहे हैं, वह आने वाले समय में खतरनाक साबित हो सकता है। ऐसी स्थिति में हम सबको पहले से ही जल को बचाने के लिए प्रयास करना चाहिए। 'जल बचाओ, जीवन बचाओ' का नारा देते हुए गांव में विशाल रैली निकाली गई और लोगों से जल बचाने की अपील की गई। इस मौके पर ग्राम प्रधान हरिशंकर उपाध्याय, प्राथमिक विद्यालय की शिक्षिकाएं गरिमा [illegible], विमला देवी, तुलसी डुगियाल सहित सैकड़ों की संख्या में स्कूली बच्चे

Varta (Kadapa,AP.)

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి - సీఐ రామకృష్ణుడు

**పులివెందుల రూరల్, మార్చి 23, ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ సమస్యాత్మక గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్లు , పోలీసు సిబ్బందితోకలిసి లింగాల మండలంలోని పార్నపల్లె, వెలిదండ్ల ఇప్పట్ల పలు గ్రామాల్లో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణుడుమాట్లాడుతూ మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందని, వారు ఆ గ్రామాల్లోని ప్రజలు ఓటర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం కవాతు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని పార్నపల్లె, వెలిదండ్ల, అంబకపల్లె, తదితర గ్రామాల్లో 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రౌడీషీటర్లు చెడు ప్రవర్తన కలిగిన వారిని రాబోయే ఎన్నికల్లో ఇబ్బందులు సృష్టిస్తారని, అనుమానంగా ఉన్న వ్యక్తులను కొందరిని గుర్తించడం జరిగిందని, వారికి సత్ప్రవర్తన కలిగి ఉండే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ పోలీసు సిబ్బంది సందర్శిస్తూ గ్రామాల్లో జరిగే పరిణామాలను తెలుసుకుంటూ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా కావాల్సిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సీఐ రామకృష్ణుడు, లింగాల ఏఎస్ఐ అమరనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు

**Andhra Jyoti (Nagari,AP.)**

# సాయుధ బలగాల కవాతు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు శనివారం పెద్దదోర్నాలలో కవాతు నిర్వహించారు. ఎస్సై సుబ్బారావు ఆధ్వర్యంలో 70 మంది సీఆర్పీఎఫ్ పోలీసులు పోలీసు స్టేషన్ నుంచి నటరాజ్ కూడలి వరకు అక్కడి నుంచి చెక్‌పోస్టు, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మీదుగా కవాతు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలన్నారు.



కవాతులో పాల్గొన్న ఎస్సై సుబ్బారావు, పోలీసులు

A naidu (Nagari,AP.)



కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

## దోర్నాలలో పోలీస్ కవాతు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందు జాగ్రత్తలో భాగంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దోర్నాల పట్టణంతోపాటు పెద్దబొమ్మలాపురం, నల్లగుంట్ల, వై చెర్లోపల్లి గ్రామాల్లో ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో 60 మందితో కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బారావు మాట్లాడుతూ శాంతిభద్రతలలో భాగంగా అల్లర్లు జరగకుండా చర్యలు కుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి కమాండర్ ఎల్ సింగర్‌వాల్, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Eenadu (Kadapa,AP)

# నేడు జమ్మలమడుగులో 144 సెక్షన్

**పెద్దముడియం(జమ్మలమడుగు), న్యూస్‌టుడే:** నామినేషన్లు వేసేందుకు సోమవారం చివరి రోజు కావడంతో జమ్మలమడుగు పట్టణంలో పోలీసు బలగాలు మోహరించాయి. రెండు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయనున్న దృష్ట్యా భారీ బందోబస్తుతోపాటు పట్టణంలో 144 సెక్షన్ విధించి 30 యాక్టు అమలు చేయనున్నారు. పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడకూడదని ర్యాలీలు, బహిరంగ సభలను నిషేధించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆదివారం జమ్మలమడుగు డీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించి కొన్ని ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. తెదేపా అభ్యర్థి పి.రామసుబ్బారెడ్డి, వైకాపా అభ్యర్థి సుధీర్‌రెడ్డి ఇదే రోజు నామినేషన్లు వేయనుండడంతో పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టారు.



**జమ్మలమడుగులో డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాల కవాతు**

**Andhra Jyoti (Kadapa,AP.)**

# సీఆర్‌పీఎఫ్ జవాన్ల కవాతు



మాట్లాడుతున్న డీఎస్పీ మాసూంబాషా

పెండ్లిమర్రి / వల్లూరు, మార్చి 24: పెండ్లిమర్రి, వల్లూరు మండలం ఎగువ పల్లె, పైడికాల్వ, అంబవరం, నల్లపు రెడ్డి పల్లెలలో ఆదివారం డీఎస్పీ మాసూంబాషా, సీఐ నాయకుల నారాయణ, పెండ్లిమర్రి, వల్లూరు ఎస్సైలు సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఈ సందర్భంగా గ్రామస్థులకు సూచించారు. ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనల్లో తలదూర్చరాదని పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే తక్షణం తమ పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటికి పరిష్కార మార్గాన్ని చూపిస్తామని, గొడవలకు వెళ్లకూడదని సలహాలు, సూచనలు అందించారు.

**Andhra Jyoti (Kadapa,AP.)**

# పోలీసుల కవాతు



వల్లూరు మండలంలోని నల్లపురెడ్డిపల్లె, అంబవరం, దిగువపల్లె, పైడికాలువ, పెండ్లిమర్రి మండలంలోని ఎగువపల్లె గ్రామాల్లో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. కడప డీఎస్పీ మాసూం బాషా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల్లో నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ నాయకుల నారాయణ, ఎస్ఐ శ్రీనివాసులు, స్థానిక పోలీసులతో బాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. - వల్లూరు

# Photos of Deployment/ Fam-Ex Of RAF









**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**